నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1 బుధవారం 7 జూన్ 2023

11న తెలంగాణ సాహిత్య దినోత్సవం : జిల్లా కలెక్టర్ రవి నాయక్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భగంగా ఈ నెల 11 న "తెలంగాణ సాహిత్య దినోత్సవం" వేడుకలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలలో భాగంగా కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ నెల 11 న మహబూబ్ నగర్ లోని శిల్పారామంలో ఈ కవి సమ్మేళనం నిర్వహిస్తున్నారు. ఈ కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు, రచయితలు, సాహితీ వేత్తలు మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన వారై ఉండాలని,తెలుగు,ఉర్దూ కవులు అందరు ఈ కవి సమ్మేళనంలో పాల్గొనవచ్చని తెలిపారు. కవితలు 20 పంక్తులు, గరిష్ఠంగా 26 పంక్తులకు మించకుండా ఉండాలన్నారు. " తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ ప్రగతి " అనే కవితాంశంతో కవితలు ఉండాలన్నారు. కవులు పంపించే కవితలు ఇంతకుముందు దినపత్రికలు, వారపత్రికలు, పుస్తకాలలో ప్రచురించబడి ఉండకూడదన్నారు. కవులు తమ కవితలను ఈ నెల 9 సాయంత్రం 5 గంటల వరకు వాట్సాప్ నంబర్ 82473 01883 కు వారి పేరు, చిరునామా, మొబైల్ నెంబర్ తో సహా పంపాలని కోరారు. కవులు తమ కవితలను పంపించేటప్పుడు వాట్సప్ లో టైప్ చేసి పంపాలని, లేదా స్పష్టంగా అర్థం అయ్యే విధంగా రాత పూర్వకంగా పంపాలని తెలిపారు.ఒక కవి లేదా కవయిత్రి ఒక కవితను మాత్రమే పంపించాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, జిల్లా కు చెందిన ప్రముఖులు ఈ కవి సమ్మేళనానికి హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.



రాష్ట్రం అనేక రంగాలల్లో అగ్రగామిగా నిలిచింది

- తొమ్మిదేళ్ల తెలంగాణ అద్భుత ప్రగతిని సాధించింది
- పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని 100 శాతం పూర్తి చేస్తాం
- రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు





నవతెలంగాణ -కందనూలు

రాష్ట్రం అనేక రంగాలలో అగ్రగామిగా నిలిచిందని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు. మంగళవారం ఆయన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో 62 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. అంతేకాక 38.5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఉయ్యాలవాడ సమీపంలో 25 ఎకరాల విస్తీర్ణంలో 166 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నాగర్ కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కళాశాల భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో తాగునీరు,సాగు నీరు, విద్యుత్తు సమస్యలు తీరిపోయాయని, తలసరి ఆదాయం పెరిగిందన్నారు. రాష్ట్రానికి ఎన్నో అవార్డులు వచ్చాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఐటీ రంగంలో దేశంలో 2 ఉద్యోగాలు వస్తే అందులో ఒకటి కచ్చితంగా తెలంగాణలో దొరుకుతున్నదని, 50శాతం ఐటి ఉద్యోగాలు హైదరాబాద్ సిటీ నుంచి వస్తున్నాయని అన్నారు. 9 సంవత్సరాలు దాటి పదో సంవత్సరంలో అడుగిడుతున్న తెలంగాణ రెండేళ్లు కరొనాతో అతలాకుతులం కాగా, కేవలం ఆరున్నర, ఏడు సంవత్సరాల కాలంలో ఎవరికి ఊహించని విధంగా అభివృద్ధి సాధించిందని, దీనికి కారణం ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులే అని వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన ఊహించని రీతిలో అభివృద్ధి సాధించిన తెలంగాణకు కారణమైన తెలంగాణ ఉద్యోగులకు సెల్యూట్ చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి మాట్లాడుతూ పరిపాలనను ప్రజలకు చేరువుగా తీసుకువచ్చేందుకు రాష్ట్రంలో 1649 కోట్ల రూపాయలతో సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనాలను నిర్మించడం జరుగుతున్నదని,ఇందులో భాగంగా ఇప్పటివరకు 18 కార్యాలయాల ప్రారంభం పూర్తికాగా నాగరకర్నూల్ 19 వది అని అన్నారు. సమీకృత జిల్లా అధికారుల కార్యాల యాల వల్ల అన్ని కార్యాలయాలు ఒకే చోటికి వస్తాయని ఆమె తెలిపారు. సంపద సృష్టి పంపిణీలో తెలంగాణ రాష్ట్రం రికార్డు సాధించిందని, రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఉద్యోగుల తరఫున ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోమ్ మంత్రి మహమూద్ అలీ,మంత్రులు ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, డీజీపీ అంజనికుమార్, ఎంపీ రాములు,మన్నే శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజ్,ఎం ఎల్ సి లు గోరేటి వెంకన్న కూచుకుల్ల దామోదర్ రెడ్డి,కసిరెడ్డి నారాయణ రెడ్డి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి , జైపాల్ యాదవ్, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి,చిట్టెం రామ్ మోహన్ రెడ్డి,అబ్రహం, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, రాష్ట్ర స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









తెలంగాణలో ఉద్యోగుల పాత్ర అభినందనీయం

నవతెలంగాణ మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర అభినందనీయమని రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయాన్ని, జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కొల్లాపూర్ చౌరస్తాలో రు. 62.2 కోట్ల రూపాయలతో నిర్మించిన నూతన సమీకృత కార్యాలయ సముదాయాన్ని సర్వ మత ప్రార్థనలతో ప్రారంభోత్సవం చేశారు. కలెక్టర్ ఛాంబర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు పి. ఉదయ్ కుమార్ ను కలెక్టర్ కుర్చీలో కూర్చోబెట్టారు. మూడు సార్లు లేపి కూర్చోబెట్టిన అనంతరం తన శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం సర్వమత ప్రార్థనలు చేయించారు. జిల్లా ప్రజలకు మంచి పరిపాలన అందించి జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టాలని సూచించారు. అనంతరం సమీకృత కార్యాలయ సముదాయాన్ని అహర్నిశలు వెంట ఉండి కష్టపడి చక్కటి నిర్మాణం చేసినందుకు రోడ్లు మరియు భావనాల శాఖ అధికారులను శాలువాలు, మేమెంటో లతో సత్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్. పి. ఉదయ్ కుమార్ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, డి.జి.పి అంజనీ కుమార్ ను శాలువాలతో సత్కరించి మేమోంటో లు బహూకరించారు.

వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు

నవతెలంగాణ -మహమ్మదాబాద్

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వి ట్రాక్టర్లతో తరలిస్తున్న అదే దారిలో వెళుతున్న విలేకరులు చూసి దీనిపై మంగళవారం ఎలాంటి అనుమతులు ఉన్నాయని ఫోటోలు తీస్తుండగా మధ్యలో ఎలాంటి సంబంధం లేకుండా వ్యక్తి మధ్యలో కల్పించుకొని మీరు విలేకరులు అంతే భయమా ట్రాక్టర్ ఎక్కించి చంపండని ట్రాక్టర్ యజమానులను రేచ్చ కొట్టాడు. దీని విషయంలో ఏమైనా నిన్ను చూసుకుంటానని విలేకరులను భయభ్రాంతులకు గురిచేస్తూ స్థానిక సర్పంచ్, రెవెన్యూ సిబ్బంది ముందు సంబంధిత వ్యక్తి సవాలు విసిరారు. మీరు విలేకరులు అయితే తర్వాత మిమ్ములను ట్రాక్టర్ తో తొక్కించి చంపిన కూడా అడిగే నాధుడే లేడు. మీరు ఏం చేస్తారో చేసుకోండి అంతా నేను చూసుకుంటానని బహిరంగ అందరి ముందుకు సవాలు చేశారు. మండల విలేకరులు పాల్గొన్నారు.

హజ్ యాత్రీకులకు ఘన సన్మానం



నవ తెలంగాణ-మహబూబ్ నగర్

ఈ ఏడాది పవిత్ర హజ్ యాత్రకు వెళుతున్న జిల్లాకు చెందిన పలువురు హజ్ యాత్రీకులను జిల్లా కేంద్రంలోని అస్తానే బాదేషా అవరణలో ఘనంగా సన్మానం చేశారు. హజాయాత్రీకులు సయ్యద్ ఇస్మాయిల్, మహ్మద్ అబ్దుల్ ఖదీర్, ఎండి.తాహెర్లను సత్కరించారు. హజ్ యాత్ర మక్కా, మదీనాలో ప్రజల క్షేమం కోసం దువా చేయాలని కోరారు. అంతకుముందు జల్సాయే ఫైజానే ఖాజా బందానవాజ్ ఉర్సు ఉత్సవాల నేపథ్యంలో నాథియా ముషాయిరా నిర్వహించారు. పలువురు భక్తిగీతాలు ఆలపించారు. కార్యక్రమంలో బర్హానే బాదేషా దర్గా ముతవల్లీ డాక్టర్ గియాజ్ పాష ఖాద్రీ, సుల్తాన్ చిష్తీ, జలీల్ నక్షబంది, ముస్తాక్ నక్షబంది, మహ్మద్ నఫిజ్ షర్ఫీ, వారిస్ పాషా షర్ఫీ, మహ్మద్ కలీం షర్ఫీ, షేక్ షరీఫ్ షర్ఫీ, జహంగీర్ పాషా ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా...ఉమ్మడి జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ ఎంపికలు

- జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎల్. రవికుమార్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కేంద్రం పాలమూరు యూనివర్సిటీ సమీపంలోని మిసా ఇండోర్ స్టేడియంలో మంగళవారం ఉమ్మడి జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ నిర్వహించారు. ఎంపికలకు ఉమ్మడి జిల్లా నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. వీరికి సింగిల్స్. డబుల్స్ పోటీలు నిర్వహించి త్వరలో రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ చాంపియన్షిప్ లో పాల్గొనే ఉమ్మడి జిల్లా క్రీడాకారులను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎల్. రవికుమార్ మాట్లాడుతూ వ్యక్తిగత క్రీడాంశాల్లో షటిల్ బ్యాడ్మింటన్ కు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభచాటాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో షటిల్ బ్యాట్మింటన్ అభివృద్ధికి తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం గెలుపొందిన వారికి ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి సాదత్ ఖాన్, జిల్లా వాలీబాల్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి చెన్న వీరయ్య, జిల్లా యోగా సంఘం కార్యదర్శి బాల్రరాజు, రమేష్‌బాబు, షౌకత్ హష్మీ, మహ్మద్ అహ్మద్. డాక్టర్ ఇమ్రాన్, రాంమోహన్, సీనియర్ క్రీడాకారులు సయ్యద్ ఎజాస్అలీ, హమెద్, వెంకటప్ప పాల్గొన్నారు.

వస్త్ర అలంకరణకు అభిమన్యు రెడ్డి హాజరు



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని చోక్కంపేట్ గ్రామంలో మంచాల నర్సింహులు కూతురు నూతన వస్త్రఅలంకరణ (పుట్టుచీర) కార్యక్రమనికి టీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. సర్పంచ్ మంచాల కృష్ణయ్య, కుత్నేపల్లి సర్పంచ్ సేవ్యానాయక్, అభిమన్యు యువసేన మండల్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, అభిమన్యు యువసేన గౌరవ అధ్యక్షులు శేఖర్ రెడ్డి, అవులమంద వెంకటేష్, వార్డుమెంబెర్ మంచాల నర్సింహులు, బోయరాజు, యువసేన నాయకులు మంచాల మల్లేష్, బోయరాజు, అజీమ్, మంచాల రాజు, కుమ్మరి రాజు, సురేష్ ,పార్టీ పలువురు నాయకులు, యూత్ వింగ్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాలమూరు జిల్లా పారిశ్రామిక కేంద్రం : మంత్రి





నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లాకు త్వరలో మరిన్ని పరిశ్రమలు రాబోతున్నాయని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం శిల్పా రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మొదట హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను మంత్రి పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తరువాత మహబూబ్ నగర్ జిల్లాలో 758 సూక్ష్మ, 105 చిన్న, 23 భారీ, 3 మెగా తరహా పరిశ్రమలు జిల్లాలో ఏర్పాటు చేసుకున్నారని, టీఎస్ ఐపాస్ ద్వారా నిర్నిత సమయంలో పరిశ్రమక అనుమతులు వచ్చేలా తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెట్టిందన్నారు. పరిశ్రమలకు కనీస అవసరమైన నీరు, కరెంటు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నందుకే పెద్ద పెద్ద పరిశ్రమలు తెలంగాణలో పెట్టుబడి పెట్టడానికి ముందుకు వస్తున్నారని మంత్రి అన్నారు. మహబూబ్ నగర్ కు కొత్తగా అమర్ రాజా బ్యాటరీస్ కంపెనీ వచ్చిందని దీనివల్ల ఎంతో మందికి ఉద్యోగాలు వస్తాయని, పక్క రాష్ట్రంలో పరిశ్రమలకు 14 నుండి 18 గంటలు కరెంట్ మాత్రమే ఇస్తున్నారని కానీ తెలంగాణలో పరిశ్రమలకు 24 గంటల కరెంటును ఇస్తున్నామని అందుకే పెట్టుబడి పెట్టడానికి వారు ముందుకు వస్తున్నారని, అప్పులు కట్టలేక మూసివేసిన పరిశ్రమలను తెలంగాణలో మళ్లీ పునః ప్రారంభిస్తున్నారని మంత్రి అన్నారు. తదనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీఎస్ ఐపాస్ ద్వారా వస్తున్న ఆన్లైన్ అప్లికేషన్లు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వాటికి అనుమతులు మంజూరు చేస్తున్నామని, జిల్లాలో చాలా పర్సనల్ పెట్టుబడి పెట్టడానికి ముందుకు వస్తున్నాయని జిల్లా కలెక్టర్ అన్నారు. పరిశ్రమల సూక్ష్మ, చిన్న, భారీ, మెగా పరిశ్రమలలో చక్కని ప్రతిభ కనబరిచిన చక్కని ప్రతిభ కనబరిచిన వారిని మంత్రి ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ అధికారి జనరల్ మేజర్ బాబురావు, హ్యాండ్లూమ్స్ జెడి వెంకటేశ్వర్లు, ఇండస్ట్రియలిస్ట్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు చేసిన డబ్బులు చెల్లించాలి

- ప్రభుత్వం కొనుగోలు చేసిన 24 గంటల్లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలి
- రైతు సంఘం అధ్యక్షులు ఎం ,కృష్ణయ్య
- బ్యాంకు అధికారులు రైతులకు రుణాలు

నవ తెలంగాణ - వీపనగండ్ల

ప్రభుత్వం కొనుగోలు చేసిన వరి ధాన్యం డబ్బులు చెల్లించాలని మండల రైతు సంఘం అధ్యక్షులు ఎం ,కృష్ణయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో సింగిల్ విండో సొసైటీ, మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన వరి ధాన్యం డబ్బులు 20 రోజులు అవుతున్న రైతుల ఖాతాలో డబ్బులు జమ కావడం లేదని అన్నారు ప్రభుత్వం కొనుగోలు చేసిన 24 గంటల్లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమవుతాయని ప్రకటనలకు మాత్రమే పరిమితమవుతుందని అన్నారు ఖరీఫ్ సీజన్ ఆసన్నమవుతున్న బ్యాంకు అధికారులు రైతులకు రుణాలు ఇవ్వడం లేదు పంట రుణమాఫీ కాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రైతాంగ సమస్యలు ఇప్పటికైనా ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

జిల్లాలో వైఎస్సార్ తెలంగాణ పార్టీని బలోపేతం చేస్తాం

- అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ కార్యాలయాలు
- వైయస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు మందడి సరోజ్ రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లాలో వైఎస్సార్ తెలంగాణ పార్టీని బలోపేతం చేస్తామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మందడి సరోజ్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రం టీటీడీ కళ్యాణ మండపం సమీపంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా కార్యాలయాన్ని మంగళవారం సరోజ్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా పార్టీ కార్యాలయంలో పూజలు నిర్వహి ంచారు. అనంతరం సరోజ్ రెడ్డి జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సరోజ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత షర్మిలమ్మ నిరంతరం పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి షర్మిలమ్మ తెలంగాణ వ్యాప్తంగా 3800కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. నిరుద్యోగ యువత, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం' ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి నిరసన దీక్షలు చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణలో వైఎస్సార్ తెలంగాణ పార్టీకి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని తెలిపారు. జిల్లాలో పార్టీని గడప గడపకు తీసుకెళుతామని తెలిపారు.త్వరలో అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ కార్యాలయాలను ప్రారంబిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జడ్చర్ల కోఆర్డినేటర్ బీస మరియమ్మ జిల్లా పార్టీ అధికార ప్రతినిధి బీడీ శామ్యూల్, పట్టణ అధ్యక్షుడు మహేందర్ జీ, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కాట్రావత్ ఆనంద్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం యాదయ్య, బీసీసెల్ అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు ముకుందా చారి, మహేందర్, అభిషేక్ యాదవ్, రఘురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వడ్లు అమ్మి నెలైనా...

పైసలు రాలే

- డబ్బుల కోసం ఎదురు చూస్తున్న రైతన్నలు.
- మృగశిర కార్తి వచ్చే పెట్టుబడికి డబ్బులు లేకపాయే.
- వడ్లను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రభుత్వానికి అమ్మాలి : రైతులు

ముఖ్యమంత్రి.మంత్రులు ఎమ్మెల్యేలు వడ్లను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రభుత్వానికి అమ్మాలని సభలు సమావేశాలు రైతు సంబరాల్లో ప్రజాప్రతినిధులు అధికారులు ఆర్భాటంగా చెబుతున్నారు. రైతులు పెట్టుబడి కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రైతులు వడ్లు ప్రభుత్వానికి అమ్మి నెలగడుస్తున్న ఇంతవరకు డబ్బులు రాలేకపోవటంతో రైతన్నలు ఎదురుచూస్తున్నారు.



వడ్ల బస్తాలు లారీ నింపుతున్న హమాలీలు.

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల రైతు వేదిక వద్ద 14 లారీల వడ్లు రైస్ మిల్లులకు వెళ్ళాయి. ఇంకా పది లారీలకు వడ్లు తూకం చేసి ఉన్నప్పటికీ లారీలు రాకపోవడంతో రైతులు లారీల కోసం ఎదురుచూస్తున్నారు. ఇంకా 14 లారీలకు సరిపోను సూరారం వీరన్నపల్లి నుంచి వడ్లు ఇంకా వస్తున్నాయి. ప్రైవేటు జరగా విక్రయిస్తే వారం రోజుల్లో డబ్బులు చేతికి వస్తున్నాయి. ప్రభుత్వానికి విక్రయిస్తే నిలగడుస్తున్న డబ్బులు రాకపోవడంతో రైతన్నలు పలు ఇబ్బందులకు గురి అవుతున్నారు.మృగశిర కార్తి వచ్చినప్పటికీ ఇంకా వర్షం పడకపోవడంతో వర్షం కోసం రైతన్నలు ఎదురుచూస్తున్నారు. దుక్కులు దున్నే రోహిణి కార్తిలో విత్తనం రైతు పట్టలే రైతులు వర్షం కోసం ఎదురు చూస్తున్నారు.



ఎంపీడీవో కార్యాలయానికి తాళం

నవ తెలంగాణ- ఆత్మకూరు.

అమరచింత మున్సిపాలిటీలో మంగళవారం ఎంపీడీవో కార్యాలయానికి అద్దె చెల్లించలేదని యజమాని గంగారం మంగళవారం తాళం వేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి దాదాపు మూడు లక్షలు అద్దె ఇవ్వవలసి ఉందని అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి ఎలాంటి స్పందన రావడంలేదని కావున కార్యాలయానికి తాళం వేసినట్లు ఆయన పేర్కొన్నారు. గతంలోని జనులు పార్టీ సమావేశంలో చర్చించడం జరిగింది. అయినా ఎలాంటి స్పందన లేకపోవడంతో తాళం వేసినట్లు, కిరాయి ఇచ్చేంతవరకు తాళం తెరువనని తెగేసి చెప్పారు.



పరిశ్రమల అభివృద్ధికి చేయూత

- జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

ప్రభుత్వం నూతన పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ, పరిశ్రమల అభివృద్ధికి చేయూత అందిస్తున్నదని జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి సూచించారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఐ.డి. ఓ.సి. సమావేశ మందిరంలో "తెలంగాణ పారిశ్రామిక ప్రగతి" వేడుకలకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టి.ఎస్. - ఐ.పాస్ ద్వారా పరిశ్రమల స్థాపనలు, అనుమతులకు సులభతరం అయ్యిందని ఆయన అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో పెట్టుబడులు పెరిగాయని, నూతన పారిశ్రామిక ఔత్సాహికులను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని ఆయన అన్నారు. భారీగా పరిశ్రమలు అభివృద్ధి చెందినట్లయితే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని





ఆయన తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, పేపర్ ప్లేట్ ల తయారు చేయటం, ఆయిల్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయటం, ఆహార ఉత్పత్తుల తయారీ వంటి మార్కెట్ లో డిమాండ్ వున్న రంగాలను ఎంచుకొని పరిశ్రమలుగా స్థాపించి, అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. పరిశ్రమల అనుమతులు పూర్తిగా ఆన్ లైన్ విధానం ద్వారా చేపడుతున్నట్లు, ఎక్కడ ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే పెట్టుబడులు అందించుటకు ఈ విధానం దోహదపడుతుందని ఆయన తెలిపారు. టి.ఎస్. - ఐ పాస్ ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు రూ. 1936.24 కోట్ల పెట్టుబడితో 143 యూనిట్లకు అనుమతులు ఇవ్వటం జరిగిందని, 4022 మందికి ఉపాధి కల్పించనున్నట్లు ఆయన వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం ద్వారా మరో నలుగురుకీ ఉద్యోగ, ఉపాధి అవకాశం కలుగుతుందని ఆయన సూచించారు. డిమాండ్ ఉన్న లాభదాయక మైన యూనిట్లను ఎంపిక చేసుకోవాలని, ఎంచుకున్న యూనిట్లపై నైపుణ్యత కలిగి ఉండాలన్నారు. నిత్యవసర వస్తువులైన నూనెలు, పప్పులు వంటి ఆహార పదార్థాలను ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకోకుండా మన రాష్ట్రంలోనే పండించి, వాటిని ప్రాసెసింగ్ చేసి, పరిశ్రమలుగా నెలకొల్పి మనకు అవసరమైన నిత్యవసర వస్తువులను మనమే తయారు చేసుకున్నట్లయితే చౌక ధరకు దొరకడమే కాకుండా, నాణ్యత కలిగి ఉంటాయని ఆయన అన్నారు. త్వరలో మన జిల్లాలో ఆయిల్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు., టీ ఐడియా పథకం ద్వారా ఇప్పటివరకు పది దరఖాస్తులకు గాను రూ.1.53 కోట్లు రాయితీలు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. టీ ప్రైడ్ పథకం ద్వారా ఇప్పటివరకు షెడ్యూల్ కులాలకు 575 యూనిట్లు, షెడ్యూల్ తెగలకు 876 యూనిట్లు, దివ్యాంగులకు 124 యూనిట్లు మంజూరు చేసి, ఎస్.సి. లకు రూ.31.95 కోట్లు, ఎస్టి.లకు రూ. 45.67 కోట్లు, దివ్యంగులకు 8.30 కోట్లు రాయితీలు అందించినట్లు ఆయన తెలిపారు. యువత కష్టపడి పనిచేసే మనస్తత్వాన్ని అలవర్చుకోవాలని, అప్పుడే ఏ రంగంలో అయినా అభివృద్ధి సాధిస్తారని యువతకు ఆయన సూచించారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో తెలంగాణ వృద్ధిరేటు చాలా ఎక్కువగా ఉన్నదని, ఇది శుభ పరిణామమని ఆయన అన్నారు. తయారీ రంగంలో నూతన ఔత్సాహికులు పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు రావాలని ఆయన సూచించారు. పరిశ్రమల రంగం అభివృద్ధికి కృషి చేస్తున్న పరిశ్రమల శాఖ అధికారులకు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ చేతితో తయారు చేసిన వివిధ రకాల వస్త్రాలను, వస్తువులను, అయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, పరిశ్రమల శాఖ అధికారి యాదగిరి, డి ఆర్ డి ఓ నరసింహులు, రాజరాజేశ్వరి బయో ఫ్యూయల్ బ్రికెట్ మేనేజింగ్ పార్టనర్ రాజ శేఖర్, హ్యాండ్ లూమ్ అసిస్టెంట్ డెవలప్మెంట్ అధికారి రాజేశ్వర్ రెడ్డి, జిల్లా అధికారులు, చేనేత కార్మికులు, పారిశ్రామిక ఔత్సాహికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పెద్దమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే



నవ తెలంగాణ -ఆత్మకూర్.

ఆత్మకూరు మండల పరిధిలోని రేచింతల, ఆరేపల్లి గ్రామాలలో మంగళవారం పెద్దమ్మ పండుగను ఘనంగా గ్రామస్తులు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హాజరై పెద్దమ్మను దర్శించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో రేచింతలలో సర్పంచ్ సరోజ రాఘవేందర్, మాజీ సర్పంచ్ మురళీధర్ రావు కుమారుడు లక్ష్మణరావు, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు కుమ్మరి వెంకటన్న, గ్రామ పెద్దలు హర్షవర్ధన్ రెడ్డి, ఆత్మకూరు ఎంపీపీ బంగారు శ్రీనివాసులు ,టిఆర్ఎస్ నాయకులు దేవర మల్లప్పజ్ రవి కుమార్ యాదవ్ ,శ్రీధర్ గౌడ్ ,విజయభాస్కర్ రెడ్డి, మాసన్న ,చేన్నయ్య ,రామకృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆరేపల్లి గ్రామం నందు..

ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికి గ్రామ ప్రజాప్రతినిధులు శాలువతో సన్మానించారు .ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ అనసూయ యుగంధర్ రెడ్డి, ఆత్మకూరు వైస్ ఎంపీపీ కోటేశ్వర్ ,రేచింతల పిఎసిఎస్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, రవికుమార్ యాదవ్ ,దేవర మల్లప్ప ,వీరేశలింగం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

టీవీగ్రస్తులకు పౌష్టికాహార పంపిణీ



నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత మున్సిపాలిటీలో డిఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా క్షయ వ్యాధిగ్రస్తులకు మంగళవారం పౌష్టికాహార కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంఆర్ ఎం ట్రస్ట్ ద్వారా ఆరు నెలల నుండి ఉచితంగా పప్పు, మంచి నూనె, పాలు, గుడ్లు తో కూడిన పౌష్టికాహార కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నిసర్ హేమాద్ మాట్లాడుతూ టీబీ వ్యాధిగ్రస్తులకు పలు జాగ్రత్తలు సూచించారు, వారం రోజుల కంటే ఎక్కువ దగ్గు వస్తు తేమలతో పాటు రక్తం పడితే వెంటనే వైద్యులను సంప్రదించి టీబీ పరీక్ష చేయించుకుంటే ప్రమాదం నుంచి కోరుకునే అవకాశం ఉందని అన్నారు, టీబీ వ్యాధిగ్రస్తులు కుటుంబ సభ్యులతో పాటు ఇతరులతో మాట్లాడుతున్న సందర్భంలో మాస్కు ధరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు నిస్సార్, దీపిక ,హెల్త్ సూపర్వైజర్ సురేందర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా యూత్ కమిటీ సభ్యులు శ్యామ్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకట్రెడ్డి ,స్టాఫ్ నర్స్ శ్రీదేవి, ఆశ వర్కర్లు ,వైద్య సిబ్బంది, వ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఘన సన్మానం



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని మరికల్ గ్రామంలో గురుకులాల్లో ఇంటర్మీడియట్ చదివి సత్తా చాటిన విద్యార్థులకు స్వేరో ఆధ్వర్యంలో గిద్ద విజయ్ కుమార్ విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. ఇంటర్లో మంచి మార్కులు సాధించిన ఝాన్సీ రాణి స్వేరో 968/1000 వేముల శృతి 943/1000 హనుమగళ్ళ అశ్విని 922/1000 గిద్ద రిషిత స్వేరో 423/440 గిద్ద కిషోర్ స్వేరో 371/440 ఆర్ దివ్య స్వేరో 320/440 పదవ తరగతిలో బర్ల అనిల్ 7.2/10 సాధించిన విద్యార్థులకు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గిద్ద విజయ్ కుమార్ స్వేరో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గిరిజన సంక్షేమ వెనుకబడిన తరగతులు మైనార్టీ సంక్షేమ చదువుతున్న పేద విద్యార్థులు ప్రైవేటు కాలేజీలకు దీటుగా ఇంటర్మీడియట్లో ఉన్నతమైన మార్కులు సాధించరు. అని అన్నారు. గురుకుల పాఠశాలల్లో అన్ని రకాల వనరులు కల్పించి విద్యార్థులను మెరుగైన ఫలితాలు రాబట్టడానికి ప్రయత్నం చేయాలని స్వేరో నెట్వర్క్ లోని పది ఆజ్ఞల వైపు విద్యార్థులు చూస్తూ భవిష్యత్తు నిర్మించుకోవాలనిఅన్నారు. డాక్టర్లుగా ఇంజనీర్లుగా సైంటిస్టులుగా ఐఏఎస్ ఐపీఎస్ లుగా దేశానికి స్వేరో నెట్వర్క్ లోని విద్యార్థులు తలమానికముగా ఉండాలని స్వేరో అంటేనే సమాజ మార్పు ఇలాంటి సన్మాన కార్యక్రమాలు మరెన్నో చేస్తూ విద్యార్థులను ఉన్నత శిఖరాలు చేర్చాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హనుమంతు స్వేరో ఫ్యామిలీ గిద్ద మహేశ్వరి విజయ్ కుమార్ స్వేరో జోగులాంబ గద్వాల జోనల్ అధ్యక్షులు, అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి సర్వ గల లక్ష్మయ్య పద్మ లక్ష్మయ్య ఉప సర్పంచ్ దశరథం జోగు నరసింహ గిద్ద కృష్ణయ్య యశ్వంత్ పవన్ కుమార్ నవీన్ రాజు రాజేష్ గ్రామ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తోపుడు బండ్లు ,అటోలకు నీడ కల్పించండి

- ప్రభుత్వానికి అఖిలపక్ష ఐక్యవేదిక విజ్ఞప్తి

నవతెలంగాణ- వనపర్తి

తోపుడు బండ్లు ఆటోలకు ప్రభుత్వం అడ్డాలను ఏర్పాటు చేసేసి ఆశ్రయం కల్పించాలని అఖిలపక్ష ఐక్యవేదిక సంఘం విజ్ఞప్తి రాష్ట్ర ప్రభుత్వానికి చేసింది. మంగళవారం తోపుడు బండ్ల సంఘం పిలుపుమేరకు వారి సమస్యలపై ఆరా తీసిన అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ వారితో చర్చించారు. అనంతరం సతీష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఐక్యవేదిక ఇప్పుడు పలు సంఘాలను కలిసే సమయంలో 60 కుటుంబాలు కలిగిన పేదలు తోపుడు బండ్లు పట్టుకుని జీవనం సాగిస్తూ వనపర్తి పట్టణంలో, ప్రతి ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే స్టీల్, సిమెంట్, మార్కెట్ లో ఉన్న సరుకులు సరఫరా చేస్తారు.వారు ఉపయోగించే బండ్లు, ఆటోలు ఒకప్పుడు ఎంపీడీవో ఆఫీస్ దగ్గర ఆపే సౌకర్యం కలది. అక్కడి స్థలంలో కాంపౌండ్ కట్టడంతో వారికి నిలువ నీడ లేకుండా పోయింది. దాంతో ఆటోలు ఎక్కడ వీలుంటే అక్కడ నిలబెడితే, దొంగలు వారి ఆటో సామాన్లు దొంగలిస్తున్నారని, లోన్ లో తెచ్చుకున్న ఆటోలు కావడంతో, పేద ప్రజలైన వీరు ఆ ఖర్చులను భరించలేక అవస్థలు పడుతున్నారు.కనుక జిల్లా కలెక్టర్ గారు, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి గారు, వీరి అవస్థలను గమనించి వెంటనే వీరికి ఆటో స్టాండ్ సౌకర్యాలు మరియు ఇల్లు లేని వారికి డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తుంది. అలాగే వనపర్తి లో ఉన్న పలు సంఘాలను కలిసి వారి వారి సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి అఖిలపక్ష ఐక్యవేదిక పోరాడుతుందని ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు తెలిపారు.

8న ఊరూరా చెరువుల పండుగ





నవతెలంగాణ- వనపర్తి

దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 8వ తేదీన నిర్వహించనున్న "ఊరురా చెరువుల పండగ" కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లి, దొడగుంటపల్లి చెరువులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఊరురా చెరువుల పండగ" వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఇందుకు తగు ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. చెరువుల వద్ద ముళ్ళ పొదలు తొలగించి, చెరువు కట్టపై శుభ్రపరచి, చెరువులను అందంగా తీర్చిదిద్దాలని ఆయన తెలిపారు. భారీ సంఖ్యలో బతుకమ్మ, కోలాటం, డప్పు వాయిద్యాలతో చెరువుల వద్దకు చేరుకొని ఆనంద ఉత్సాహాలతో ఈ వేడుకలను విజయవంతం చేయాలని అధికారులకు ఆయన సూచించారు. చెరువు వద్దకి వచ్చే వారికి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయన తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని ఆయన అన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో వెబెక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు బతుకమ్మ కోలాటాలతో బయలుదేరి, చెరువు కట్ట వద్ద కట్ట మైసమ్మ పూజలు నిర్వహించి, అనంతరం మంచి భోజనాలు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి తహసిల్దార్ సంధ్య, ఎంపీడీవో అఫ్జలుద్దీన్, వ్యవసాయ శాఖ ఏఈలు, క్లస్టర్ ఏఈలు,పాల్గొన్నారు.

ఆత్మకూరు : అమరచింత మున్సిపాలిటీలో మంగళవారం ఈనెల 8న నిర్వహించబోయే చెరువుల పండుగ సందర్భంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాట్ల గురించి చర్చించారు .పట్టణంలోని పెద్ద చెరువు దగ్గర చెరువుల పండుగ నిర్వహించాలని ప్రదేశాన్ని పరిశీలించారు . కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మంగమ్మ ,వైస్ చైర్మన్ గోపి, తహసీల్దార్ షేక్ చాంద్ పాషా, ఎంపీడీవో జ్యోతి ,ఎస్సై శివ నాగేశ్వర్,వివిధ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



పోరాట ఫలితమే ఆశలకు పరీక్ష రద్దు



నవతెలంగాణ - కొత్తకోట

సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు చేసిన పోరాట ఫలితమే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఆశ కార్యకర్తలకు పరీక్షను రద్దు చేసినందుకు ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి జే భాగ్య హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆశ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశలకు 18 వేల రూపాయలు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని కోరారు. ప్రభుత్వం ద్వారా 32 రకాల రిజిస్టర్ ను ప్రింట్ చేసి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. క్వాలిటీ తో కూడిన యూనిఫామ్స్ ప్రస్తుతి సెలవులు జాబ్ చార్ట్ లు ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. పోరాట ఫలితమే ఆశ కార్యకర్తలకు హామీలు ఇచ్చారని ఆమె పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలు అందర్నీ కార్మికురాలుగా గుర్తించి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కూడా కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో పుష్ప ,బుచ్చమ్మ, చంద్రకళ, భాగ్యమ్మ, కాంచన పాల్గొన్నారు.

అందుబాటులో జీలుగు విత్తనాలు

నవతెలంగాణ- వీపనగండ్ల.

65 శాతం సబ్సిడీతో ప్రభుత్వ జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏఈఓ శివ ఒక ప్రకటనలో పేర్కొన్నారు 30 కేజీల బస్తా 843 రూపాయలు ,30 కేజీల బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోడం జరుగుతుందని కావలసిన రైతులు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొచ్చి గోపాల్ దిన్నె, రంగవరం, గోవర్ధనగిరి గ్రామాల రైతులు తీసుకువెళ్లాలని కోరారు

హామీలు అమలు చేయాలి : సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా

నవతెలంగాణ -ఆత్మకూరు



కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంతా వనపర్తి జిల్లా కార్యదర్శి ,నందిమల్ల ఎంపీటీసీ హనుమంతు డిమాండ్ చేశారు. అమరచింత మండల కేంద్రంలోని మస్తీపురం, నందిమల్ల ,కృష్ణంపల్లి ,ఎక్స్ రోడ్డు గ్రామాలలో సిపిఐ ఎమ్మెల్యే ప్రజాపంతా పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించారు. ప్రజా ఆకాంక్షలను దీక్ష దివస్ను నిర్వహించి నిరసన తెలిపి సిపిఎంఎల్ ప్రజాపంతా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చని ప్రభుత్వానికి ఉత్సవాలు నిర్వహించే నైతిక హక్కు లేదాని, కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా రాష్ట్ర ఏడవ మహాసభ పిలుపుమేరకు మంగళవారం వివిధ గ్రామాలలో ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ. గడచిన పది సంవత్సరాల కాలంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యాన్ని కూని చేసిందని ,నిరుద్యోగాన్ని పెంచిందని, ఐదు లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజల నెత్తిన భారం మోపిందని, కాంట్రాక్టు వ్యవస్థ ఉండదని చెప్పిన కేసీఆర్ క్రమబద్ధీకరణ చేయడంలో విఫలమయ్యాడని, డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడంలో కేసీఆర్ మోసం చేశాడని ,అలాగే రైతులకు రుణమాఫీ చేయకుండా రైతన్నలను మోసం చేశాడని తెలిపారు. పోడు భూములను పట్టాలిస్తానని చెప్పి కాలయాపన చేస్తున్నాడని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తాం అని చెప్పి అందరికీ జీవన భృతి అందించడంలో విఫలమయ్యాడని ఆరోపించారు. ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు నీరు ఇస్తానని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదని ,హామీల ప్రభుత్వం గా మారిందని, నీళ్ల ,నిధులు నియామకాల కోసం తెలంగాణ ఉద్యమం కొనసాగిందాని, రాష్ట్ర సాధన ఉద్యమంలో సబండ వర్గాలు పాల్గొన్నయని తెలంగాణ వచ్చిన తర్వాత కష్టాలు ,కన్నీళ్లు ప్రజలకు మిగిలాయని ,రాజభోగాలు కేసీఆర్ కుటుంబానికి మిగిలాయని, అందినంత తెలంగాణ సంపద దోచుకున్నారని బంగారు తెలంగాణ ఏమో కానీ కెసిఆర్ కుటుంబం బంగారు కుటుంబం గా మారిందని ఆయన అన్నారు .కేసీఆర్ ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటంలో చేయాలని అన్ని వర్గాల ప్రజల్ని కోరారు .దీక్ష దివస్ సందర్భంగా ఈ నెల 8న అమరచింత మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా, ఆ తర్వాత 12వ తేదీన వనపర్తి జిల్లా కేంద్రంలో దీక్ష దివస్ నిర్వహిస్తున్నామని ఇట్టి కార్యక్రమాలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .ఇటి కార్యక్రమంలో ఐఎఫ్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ ,సిపిఐ ఎమ్. ఎల్ ప్రజాపంతా డివిజన్ నాయకులు సి రాజు, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజన్న, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఏ సామెల్, పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి వెంకటేష్ ,పార్టీ ప్రజాసంఘాల నాయకులు ఎల్.రాజు ,శ్రీను ,రాజు ,మురళి, బాబు ,మన్యం, అంజి, జనార్ధనమ్మ శైలజ,మహేశ్వరి,కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథకాలపై డాక్యుమెంటరీ సినిమా



నవ తెలంగాణ పెబ్బేరు

తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులపై డాక్యుమెంటరీ సినిమా ప్రదర్శన నిర్వహించినట్లుపెంచికలపాడు సర్పంచ్ గోవింద నాయుడు తెలిపారు. మంగళవారం వనపర్తి నియోజకవర్గంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కృషితో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పెంచికలపాడు గ్రామంలోఇంటింటి ప్రచారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. రాత్రి గ్రామంలో డాక్యుమెంటరీ సినిమా ద్వారా అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలందరికీ తెలిసేలా ప్రదర్శించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో బారాస పార్టీ కార్యకర్తలు ప్రజాప్రతినిదులు ప్రజలు ,ముఖ్యనాయకుల తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయం అంగన్వాడీ కేంద్రం



నవతెలంగాణ- హన్వాద

మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో మూడవ అంగన్వాడి కేంద్రం ప్రమాద భరితంగా ఉంది గ్రామంలో మూడు అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. రెండు అంగన్వాడి కేంద్రాలకు పక్కాభవనాలున్నాయి. కానీ మూడో అంగన్వాడి కేంద్రం అద్దె ఇంటిలో కొనసాగుతుంది. ప్రస్తుతం ఆ ఇల్లు శిథిలావస్థకు చేరుకుంది పైకప్పు ఎప్పుడు కులుతుందో అనే భయబ్రాంతులకు గురవుతున్నారు. చుట్టూ ఉన్న ప్రహరీ కూడా కూలిపోయి పడి ఉన్నది మరికొంత వర్షాకాలం వస్తే పడిపోయే పరిస్థితిలో ఉన్నది కూలిన ప్రగాఢ గోడలో విషపూరిత సర్పాలు ఉండేందుకు వీలు కలుగుతుంది. అందులోనే చిన్న పిల్లలను అంగన్వాడి కేంద్రానికి తీసుకువచ్చి విద్యార్థులు నేర్పుతున్నారు. చిన్నారులు తెలియక ప్రహరీ గోడ అంచున ఆడుకుంటుంటే ఎప్పుడు కులుతుందో అనే భయం పిల్లల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. అంగన్వాడి కేంద్రానికి పంపేందుకు ఆసక్తి చూపడం లేదు. కావున పక్కా భవనానికి కేంద్రాన్ని మార్చాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి పక్క భవనాన్ని నిర్మించాలని కోరుతున్నారు.



నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
బుధవారం 7 జూన్ 2023



పలు పార్టీల నాయకులు ముందస్తు అరెస్ట్



నవ తెలంగాణ- పెద్ద కొత్తపల్లి

జిల్లా కేంద్రంలో మంగళవారం కలెక్టరేట్ కార్యాలయం, మెడికల్ కాలేజీ భవన ప్రారంభోత్సవం, భారీ బహిరంగ సభకు సీఎం కేసీఆర్ రానున్న నేపథ్యంలో మండలంలోని పలు పార్టీల నాయకులను కార్యకర్తలను స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టుచేశారు. అరెస్టు అయిన వారిలో కాంగ్రెస్ తాలూకా మైనార్టీ అధ్యక్షుడు బాలపీరు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మామిడి చెట్ల శేఖర్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు దూదేకుల సయ్యద్, బీఎస్పీ నాయకులు పుట్ట రాజశేఖర్, ఎండీ సయ్యద్ అలాగే బీజేపీ నాయకులు ఉన్నారు.

విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను విజయవంతం చేయాలి



నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని జొన్నల బోగుడ గ్రామంలో ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే అభయ ఆంజనేయ స్వామి నూతన ఆలయ, విగ్రహాల మహోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వాటిని విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ ఇందిరా రవి నాయక్, ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలు 7న గోపూజ, గంగపూజ, మహాగణపతి పూజలు, 8న విగ్రహాల ఊరేగింపు, కందోత్సవం, 108 కలశాలతో పూజలు నిర్వహించబడునని, 9న విగ్రహాల ప్రతిష్ఠ నవ, గ్రహాల ప్రతిష్ఠ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

సీఎం సభకు వెళ్లకుండా బీఎస్పీ నాయకుల అరెస్ట్



నవ తెలంగాణ- తెలకపల్లి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎస్పీ నూతన కలెక్టరేట్ ఆఫీసులప్రారంభోత్సవానికి వస్తున్న సందర్భంగా మంగళవారం మండల బీఎస్పీ అధ్యక్షుడు శివశంకర్ మరికొందరి బీఎస్పీ నాయకుల ను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ అరెస్టుకు నిరసనగా బీఎస్పీమండల అధ్యక్షుడు రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ.. ప్రజల తరపున సమస్యలు ఎత్తిచూపడంతోనే కావాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని ధ్వజమెత్తారు, బీఎస్పీ నాయకులపై ఈ అక్రమశిక్షణ పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు.

మహిళలకు కూలి డబ్బులు సమకూరుస్తాం



నవతెలంగాణ- వంగూరు

మహిళలకు కూలి డబ్బులు ఇస్తానే కదులుతామని కొందరు మహిళలు మొరపెట్టుకోవడంతో మండలంలోని 27 గ్రామపంచాయతీలలో ఉన్న కొందరు మహిళలు మీటింగ్‌కు వస్తే మాకు ఏమి వస్తుందని మహి ళలు కొందరు ప్రశ్నించడంతో ప్రజా ప్రతినిధులు కొందరు నాయకులు మహిళలను మభ్య పెట్టి ప్రతి మహిళకు కూలీ డబ్బులు ఇవ్వడంతో పాటు భోజన వసతి కల్పిస్తామని చెప్పి మభ్యపెట్టి మాయమాటలు చెప్పి న సంఘటన మండలంలోని కనిపిస్తుందని తెలుస్తోంది. సీఎం కేసీర్ మీటింగ్‌కు హాజరవుతేనే కళ్యాణలక్ష్మి మరికొన్ని పథకాలు వర్తిస్తాయని వెళ్లబుచ్చడంతో మహిళలే ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నట్లు తెలుస్తోంది.

మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తాం

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్

నవతెలంగాణ- వనపర్తి

కార్మికుల హక్కుల కోసం నిలదీసే కార్మిక నేతలపై, కార్మికులపై అధికార మదంతో అవాకులు చవాకులతో అనుచిత వ్యాఖ్యలు చేసిన వనపర్తి డీసీహెచ్ఎస్ డాక్టర్.రాజ్ కుమార్‌పై చర్యలపై త్వరలోనే మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తామని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూని యన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి పరిధిలోని ఎంసీఎచ్ ఆస్పత్రిలో శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ గార్డు సూపర్వైజర్ కార్మికుల ఉమ్మడి విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ.. డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజ్‌కుమార్ బాధ్యతయుత ప్రభుత్వ అధికారిణి అనే సోయి మరచి మతిభ్రమించిన వారిలా వైద్య శాఖల పని చేస్తున్న సిబ్బందిని కార్మికుల్ని నోటితో దురుసుగా తిడుతూ నయా ఉదారవాద వైద్య అధికారి అని మండిపడ్డారు. కాంట్రాక్టర్లు స్వేచ్ఛగా కార్మికుల వేతనాల్లో పీఎఫ్, ఈఎస్ఐలో కోతలు పెడుతూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న పట్టించుకునే నాథుడు లేడని వాపోయారు. ప్రభుత్వాసుపత్రిలో పనిచేసే కార్మికుల వేతనాలు, సమస్యలు, కాంట్రాక్టర్లు ఆగడాలపై వివిధ పర్యాయాలు కలెక్టర్‌కి ఫిర్యాదులు చేస్తే కలెక్టర్ తక్షణమే స్పందించి అధికారులకు ఉకుం జారీ చేసి నెలలు గడుస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరమ్మన్నారు. డాక్టర్. రాజ్ కుమార్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. డాక్టర్.రాజ్‌కుమార్ వాడే అభ్యంతరకర భాషపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గతవారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే రాష్ట్ర వైద్య విధాన పరిషత్ డిప్యూటీ కమిషనర్‌కి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీరాములు మాట్లాడుతూ.. డీసీహెచ్ ఎస్ డాక్టర్.రాజ్‌కుమార్‌పై చర్యలు తీసుకునే వరకు దశలవారీగా పోరాట కార్యాచరణ నిర్వహించాలని నిర్ణయించామని, కార్మికుల పొట్టలు కొడుతూ కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతూ అధికార మదంతో విర్రవీగితే చూస్తూ సహించేది లేదని మండిపడ్డారు. డాక్టర్ రాజ్ కుమార్ వ్యవహార శైలిపై తక్షణమే క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నేత జి.రమేష్ కార్మికులు మోహన్, రాము, జలాల్, మణికంఠ, ప్రవీణ్, శ్రీహరి, మహేష్, చంద్రశేఖర్, భరత్, కళావతి, శకుంతలమ్మ, భాగ్యమ్మ, మల్లమ్మ, నవనీత, శివమ్మ, మహేశ్వరి, మంజుల, సుజాత, బాలమ్మ, సరస్వతి, విజయలక్ష్మి, జయ శ్రీ, చెన్నమ్మ, లక్ష్మీపార్వతి, మనీషా, అనిత తదితరులు పాల్గొన్నారు.



బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

నవతెలంగాణ -తాడూర్

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని మంగళవారం మండల వ్యాప్తంగా ఆయా పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంతారం ప్రధానోపాధ్యాయులు శేషగిరి మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బోధన జరుగుతుందని, ఉచిత భోజనంతోపాటు రెండు డ్రస్సులు అందజేస్తున్నట్లు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. పదోతరగతిలోనూ గురుకుల పాఠశాలలోనూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే అత్యధిక మార్కులు సాధించారని తల్లిదండ్రులు గమనించి తమపిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంతారం ఉపాధ్యాయులు లక్ష్మణ్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం సభకు తరలివెళ్లిన బీఆర్ఎస్ నాయకులు



తాడూర్‌లో..

నవతెలంగాణ - తెలకపల్లి

నియోజకవర్గంలో కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయాల ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న తెలంగాణ సీఎం కేసీర్ సభకి మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆదేశంమేరకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదులు నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి బహిరంగసభకు అశేషంగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమ్ము మధు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదుల నరేందర్‌రెడ్డి, మండల రైతు సమితి అధ్యక్షుడు జి మాధవరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పార్టీ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తాడూర్

మండలం పరిధిలోని వివిధ గ్రామాల నుంచి నాగర్‌కర్నూల్‌లో జరిగే బహిరంగ సభకు బయలు దేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధ్యక్షుడు యార రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పడి నుంచి నేటి వరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. అందులో భాగంగా మంగళవారం మండలం నుంచి పదివేల మంది సభకు తరలివెళ్లారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం మాశన్న, పర్వతాలు, యారా కృష్ణయ్య, చింత సత్తిరాజు, బీఆంఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్ మంగళవారం కలెక్టరేట్, మెడికల్ కాలేజీ భవన నిర్మాణాలను భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్న సందర్భంగా మండల కేంద్రంలోని మారెడుమాన్ దిన్నెగ్రామంలో మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పిల్లిగుండ్లనాగరాజు, సోమిశెట్టి రాజశేఖర్, మాజీ సర్పంచ్ జక్కులనరసింహ ఆధ్వర్యంలో చంద్రకల్‌లో సర్పంచ్ నాగయ్య, రమేష్‌రెడ్డి, ఎదురపల్లి కాశన్న ఆధ్వర్యంలో గంట్రావుపల్లిలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు చిర్ల కృష్ణయ్య, బాబురావుఆధ్వర్యంలో సాతాపూర్‌లో సింగిల్ విండో అధ్యక్షుడు కట్ట రాజేందర్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుజ్జల పరమేష్ ఆధ్వర్యంలో ముష్టిపల్లిలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గణేష్‌రావు ఆధ్వర్యంలో జొన్నలబోగుడలో సర్పంచ్ ఇందిరారవి నాయక్ ఆధ్వర్యంలో చిన్నకార్పాములలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌యాదవ్ ఆధ్వర్యంలో వెన్నచర్లలో మాజీ సర్పంచ్ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో అలాగే మండలంలోని పలు గ్రామాల్లో నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో సీఎం బహిరంగ సభకు బయలుదేరారు.

తిమ్మాజీపేట: నాగర్ కర్నూల్ లో నిర్వహించే బహిరంగ సభకు మండలం నుండి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు దాదాపుగా ఎనిమిది వేల మంది తరలి వెళ్లారు. మండలం నుంచి వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి చేరుకొని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుని జోగు ప్రదీప్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ కు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో నాయకులు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీ సీలు, కార్యకర్తలు ప్రజలు తరలి వెళ్లారు.

వెల్దండ: జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ సమీకృత భవన ప్రారంభోత్సవం , టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, ఎస్పీ కార్యాలయ ప్రారంభోత్సవాలతో పాటు భారీ బహిరంగ సభకు విచ్చేస్తున్న కేసీఆర్ సభకు మండల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వెళ్లారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి ఆర్టీసీ బస్సులలో మహిళలు , బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు , నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వాహన శ్రేణి ర్యాలీని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యెన్నం భూపతిరెడ్డి జండా ఊపి ప్రారంభించారు.

సీఎం సభకు తరలిన గోలి శ్రీనివాసరెడ్డి ..

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి తన అనుచరులతో కలిసి వెల్దండ మండల కేంద్రం నుండి భారీగా వాహన సీనులో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఎం కేసీఆర్ బహిరంగ సభకు తరలి వెళ్లారు.



తెల్కపల్లిలో..



వెల్దండ: సీఎం సభకు బయలుదేరి వెళ్తున్న గోలి శ్రీనివాసరెడ్డి ..



పెద్దకొత్తపల్లిలో..



తిమ్మాజీపేటలో..

మల్లు భట్టి విక్రమార్క పాదయాత్రలో మండల నాయకులు

నవ తెలంగాణ -వెల్దండ

తెలంగాణ రాష్ట్ర ప్రతిపక్ష నాయకులు మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ పాదయాత్ర అచ్చంపేట నియోజకవర్గంలోని సిద్దాపూర్‌కు చేరింది. మంగళవారం వెల్దండ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్రకు సంఘీభావం మల్లు భట్టి విక్రమార్కను కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని భట్టి విక్రమార్క సూచించారని వెల్దండ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్ కిసాన్, సెల్ తాలూకా అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్లపల్లి శేఖర్, ఉపాధ్యక్షుడు పుల్లయ్య, నాయకులు గోపాల్‌నాయక్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం..



నవ తెలంగాణ- వెల్దండ

కాంగ్రెస్ పార్టీ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్ అన్నారు. మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్ నాగర్ కర్నూలు జిల్లా పర్యటన నేపథ్యంలో మండల కాంగ్రెస్ నాయకులను తెల్లవారుజామున హౌస్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కు ప్రజలకు లేదా అని ప్రశ్నించారు. అరెస్టులతో ఎన్ని రోజులు పరిపాలన కొనసాగిస్తారన్నారు. రాబోయే ఆరు నెలలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. పోలీ సులు అరెస్టు చేసిన వారిలో కిసాన్‌సెల్ తాలూకా అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు చల్లా మధుసూదన్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కడారి శ్రీనివాస్‌యాదవ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్ , సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లయ్య, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి, గోపాల్ నాయక్, కొండల్‌యాదవ్ ఉన్నారు.

తాసిల్దార్ కార్యాలయంలో అక్రమ వసూలా దందా

- డాక్యుమెంట్ కి ఐదువందలనుంచి వెయ్యిచొప్పున వసూలు

నవతెలంగాణ-ఉప్పునుంతల





మండలం కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో ధరణి భూముల రిజి స్ట్రేషన్లు జరుగుతుండగా జరిగిన తర్వాత డాక్యుమెంట్ ఫైల్స్ చేతికి రావాలంటే డబ్బులు ఇవ్వాల్సిందేనని కార్యాలయం సిబ్బంది సామాన్య ప్రజలను రైతులను ఆందోళనకు గురిచేస్తున్నారు. పైసలు ఇచ్చిన తర్వాతే డాక్యుమెంట్‌పై స్టాంపు వేసి ఇస్తానని లేకపోతే కాదని బహిరంగంగా అక్రమానికి పాల్పడుతూ డబ్బులు కాజే స్తున్నారు. ఒక డాక్యుమెంటుకు ఐదు వందల నుంచి వెయ్యి వరకు డిమాండ్ చేస్తు న్నారు. కార్యాలయంలో పనిచేస్తున్న వీఆర్ఏ సతీష్‌వసూలు చేస్తున్నట్టు మండల ప్రజలు తెలియజేస్తున్నారు. ఈ వసూళ్లన్నీ తాసిల్దార్ సిబ్బంది అందరూ నిర్ణయించుకునే అక్రమంగా ఒకరోజుకి ఐదునుంచి పదివేల వరకు వసూలు చేస్తున్నట్టు మండల ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం తాసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిని అరికట్టడానికి ప్రజలకు రైతులకు అందరికీ న్యాయం చేకూరాలని ప్రభుత్వం ధరణి వెబ్సైట్‌ను ప్రవేశపెట్టింది అయినా అవినీతికి అధికా రులు పాల్ప డుతున్నట్టు మరొకసారి రుజువైనట్లు తెలుస్తుంది. మంగళవారం జరిగిన రిజి స్ట్రేషన్‌లో నలుగురి దగ్గర వసూలు చేస్తున్నట్లు నవతెలంగాణ విలేఖరి దృష్టికి రాగా హుటాహుటిన మండల కార్యాలయానికి చేరుకొని జరుగుతున్న దృశ్యాన్ని అక్రమ వసూలను తన కెమెరాలో బంధించాడు. మండల కార్యాలయం అధికారులపై చట్టరీత్యా చర్యతీసుకొని న్యాయం చేయాలని మండల ప్రజలు పై అధికారులను వేడుకుంటున్నారు.

జిల్లా ఉత్తమ అవార్డు అందుకున్న శంకర్



నవ తెలంగాణ- నర్వ

నారాయణపేట జిల్లా నర్వ మండల మీసేవ శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం నిర్వాహకులు సెంటర్ నిర్వాహకులు మల్లన్ కోటి శంకర్ మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ పారిశ్రామిక, ఐటీ ప్రగతి ఉత్సవాల్లో భాగంగా జిల్లా ఉత్తమ సేవా అవార్డ్‌ను కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యే శ్రీ రాజేందర్ రెడ్డి గార్ల చేతుల మీదుగా అందుకున్నారు.తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ఐటీ అభివృద్ధిలో ఉత్తమ సేవలు అందించినందుకు గానూ ఆధార్ ఈ ఎస్‌డీ ఐటీ విభాగంలో అవార్డును అందజేసినట్లు కలెక్టర్ శ్రీ హర్ష తెలిపారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ప్రశంసాపత్రం, మెమేంటో ను అందుకోవడం జరిగిందని అవార్డు గ్రహీత శంకర్ తెలిపారు. ఈ ఉత్సవాల్లో మీ సేవా ఈ జిల్లా మేనేజర్ సయ్యద్ ఖాద్రీ,డిస్ట్రిక్ట్ మేనేజర్ రాం మోహన్ జిల్లా, ఆయా శాఖల అధికారులు జిల్లాలోని ఆయా మండలాల మీ సేవ, ఆధార్ సెంటర్‌ల నిర్వాహకులు మహిమూద్, రఫీ, భీమ్ రాజు, వెంకట్‌రాం రెడ్డి, శ్రీనివాసులు, కమ్రొద్దిన్, అజయ్, చంద్రశేఖర్ తదితులు ఉన్నారు.

పంట పొలాలలో పెద్దపులి సంచారం

- **ఆందోళన చెందుతున్న రైతులు**

నవ తెలంగాణ -అచ్చంపేట

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియా పరిధిలోని అమ్రాబాద్ మండలం శ్రీశైలం ప్రధాన రహదారి వటువర్లపల్లి గ్రామ శివారు రైతు పొలాలలో మంగళవారం మధ్యాహ్నం పెద్దపులి సంచరించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పెద్దపులిని చూసిన రైతులు అరుపులు, కేకలు వేయడంతో పెద్దపులి దట్టమైన అడవిలోకి వెళ్లిపోయింది. వానకాలం పంటలు సాగుచేయడానికి పంట పొలాల్లో రైతులు బిజీగా ఉంటున్నారు. ఇలాంటి పరిస్థితులలో పంటపొలాల్లో పెద్దపులి సంచరిస్తుండడంతో ప్రజలు, రైతులు భయపడుతున్నారు.

బీజేపీలో చేరిక..



నవ తెలంగాణ - వంగూరు

మండలంలోని దిండి చింతపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి బీజేపీ పార్టీలో చేరితే సరి పోతుందా అని కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎద్దేవా చేశారు. మంగళవారం అచ్చంపేట నియోజకవర్గంలోని బీజేపీ పార్టీ తరపున కాబోయే ఎమ్మెల్యే అభ్యర్థి అని పలు వురు చర్చించుకుంటున్న మాట వాస్తవమే అయినప్పటికీ, మండల కేంద్రంలో సమీక్ష సమావేశం బీజేపీ పార్టీ తరపున ఏర్పాటు చేయడంతో నియోజకవర్గ, జిల్లా నాయకులు పాల్గొని సమావేశాన్ని ఏర్పాటు చేయగా, సమావేశనంతరం దిండి, చింతపల్లి గ్రా మానికి చెందిన ఒకేఒక వ్యక్తి బీజేపీ పార్టీలో చేరడంపై మిగతా ప్రతిపక్ష పార్టీల నాయకులు ఒకే ఒక వ్యక్తి చేరడం ఏమిటని నవ్వుకున్నారు.

ఆర్థిక సాయం అందజేత



నవ తెలంగాణ -వెల్దండ

మండల పరిధిలోని ఉబ్బలగట్టు తండాకు చెందిన బజ్యా నాయక్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బుజ్జి సాజ్యానాయక్ మృతుడి కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతుని కొడుకు కిషన్ నాయక్‌కు రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. సర్పంచ్ వెంట గ్రామస్తులు గోపాల్ నాయక్, బూర్యనాయక్, మోహన్ నాయక్, రామ్ సింగ్, దేవ్, దేవేందర్, జగన్, బిక్షపతి, నరేష్ తదితరులు ఉన్నారు.

గోవా మద్యం స్వాధీనం



నవతెలంగాణ- కృష్ణ

గోవాకు చెందిన మద్యం అక్రమంగా తరలిస్తుండగా పట్టుకుని స్వాధీనం చేసుకున్నట్లు కృష్ణ చెక్ పోస్ట్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాష్ట్ర సరిహద్దులో ఉన్న కృష్ణ చెక్ పోస్ట్‌వద్ద ఎక్సైజ్ సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా గోవా నుండి వచ్చిన కారులో 16 బాటిల్ల గోవా మందు లభించిందని సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ తనిఖీలు ఎక్సైజ్ సిబ్బంది ఆంజనేయులు హెడ్ కానిస్టేబుల్ జయరాం నాయక్, హర్షవర్ధన్‌గౌడ్, మహబూబ్ నగర్ డీటీఎఫ్ ఎస్ఐ తనిఖీలో పాల్గొన్నారు.

కులవృత్తుల వారికి లక్ష ఆర్థిక సాయం

నవతెలంగాణ- వనపర్తి

జిల్లాలో వెనుకబడిన తరగతుల వర్గాల వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని వందశాతం సబ్సిడీతో అందించనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎం. అనిల్ ప్రకాష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా ఈ నెల 6నుంచి 20 వరకు దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొ న్నారు. కులవృత్తులు, చేతివృత్తుల చేసుకునేవారు ప్రభుత్వం సూచించిన www. tsobmmsbc.cgg. gov. In ద్వారా తమ దరఖాస్తులను అప్లోడ్ చేయా ల్సి ఉందన్నారు. ఈ ఆర్థిక సాయం పొందడానికి వెనుకబడిన తరగతుల వారికి మాత్రమే అవకాశం ఉందని, అభ్యర్థులు 18 ఏళ్ల నుండి 55 ఏళ్ల లోపు వారికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులకు పట్టణవా సుల వార్షిక ఆదాయం రెండు లక్షలు, గ్రామీణ ప్రాంత వాసులకు లక్షన్నరకు మించరాదని పేర్కొన్నారు. గతంలో బీసీ కార్పొరేషన్ ద్వారా 50 వేలకు మించి లబ్దిపొందిన అభ్యర్థులు ఈ పథకానికి అనర్హులని ప్రకటించారు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఆధార్ కార్డు, పాస్ ఫోటో, కుల ధ్రువీకరణ సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా వెను కబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

సీఎం బహిరంగ సభను జయప్రదం చేయండి

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
- ధరూర్‌లో ఇంటింటి ప్రచారం



ధరూర్ : సీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కోరారు. మంగళవారం మండలకేంద్రంలో ఇంటింటికీ తిరిగి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి 12న జరిగే సీఎం భారీ బహిరంగ సభ ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం సీఎం సభకు సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులతో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మధ్యాహ్నం 3:00 గంటలకు గద్వాల జిల్లా కేంద్రంలోని అయిజరోడ్ వద్ద జరిగే భారీ బహిరంగ సభను బీఆర్‌ఎస్ పార్టీ ప్రజా ప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, ప్రజలు, రైతులు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ముందుగా గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలకేంద్రంలోని రైతు వేదిక భవనంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ నెల 12న సీఎం కేసీఆర్ గద్వాల పర్యటన సందర్భంగా గద్వాల జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవాలకు విచ్చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మండలం అధ్యక్షుడు డీ.ఆర్ విజయ్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, వ్యవసాయ మా ర్కెట్ యార్డ్ డైరెక్టర్ నర్సింహులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, జాకీర్, ప్రభాకర్‌గౌడ్, శ్రీరాములు,సుధాకర్‌రెడ్డి, రంగస్వామి, విజయ్‌రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, భీమ్‌రెడ్డి, కురుమన్న, యూత్ మండల అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంజీవ్ స్మాట్ ఉపాధ్యక్షుడు జాంపల్లి భరతసింహా రెడ్డి, నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- వ్య.కా.సం జిల్లా కార్యదర్శి గోపాల్



నారాయణపేటటౌన్ : గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు వెంటనే కూలి డబ్బులు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం దామరగిద్ద మండల ఉడ్మలగిద్ద గ్రామంలో జరుగుతున్న ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి బడ్జెట్ లో నిధులు తగ్గించడంతో కూలీలకు నెలలు గడుస్తున్న కూలీ డబ్బులు రావడంలేదని అన్నారు. గ్రామంలో దాదాపు వందమంది కూలీలకు గత సంవత్సరం చేసిన పనులకు నాలుగు వారాలకు సంబంధించిన బిల్లులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు వారంవారం కూలి డబ్బులు చెల్లిం చాలని ఉన్నా.. అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సారి బడ్జెట్‌లో ఏకంగా రూ.25 వేల కోట్ల నిధులు తగ్గించిందన్నారు. క్రమంగా ఉపాధి హామీ పథకంను ఎత్తివేసే కుట్ర జరుగుతుందని పేర్కొన్నారు. కూలీలు ఐక్యంగా పోరాడి చట్టాన్ని సంరక్షించుకోవాలని కోరారు. ప్రభుత్వం వెంటనే ఉపాధి కూలీలకు పనిముట్లు గడ్డపార, పారా, గంప అందించాలని డిమాండ్ చేశారు.పని ప్రదేశాల్లో నీడకోసం టెంట్లు, మెడికల్ కిట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రకాష్, దొబ్బలి భీంశప్ప, వెంకటప్ప, బాల్ రెడ్డి, నర్సిములు, కొండప్ప పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'కంటివెలుగు'

గట్టు :మండలంలోని మాచర్ల , ఆలూరు , ముచోనిపల్లిలో మంగళవారం 398 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.24మందికి అద్దాలు అందజే శారు.31 మందికి ఆర్డర్ గ్లాసుల కోసం పంపించారు. ఈ కార్యక మంలో అలూర్ నందు , డాక్టర్ తిమ్మప్ప, ఏఎన్‌ఎం భారతి , ఆశా కార్యకర్తలు, సా యీ, కిరణ్, స్వర్ణలత, డాక్టర్‌సమీరా కౌసర్ బాలమ్ రేణుక తది తరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



నారాయణపేట టౌన్ : నారాయణపేట మండలంలోని కోటకొండ గ్రామంలో మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 28వ రోజుకు చేరాయి. ఈ రిలే దీక్షలో ప్రగతి శీల మహిళా సంఘం మహిళలు దీక్షలో కూర్చున్నారు. సభకు ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సౌజన్య అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తలుగా ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి, బీజేపీ రాష్ట్ర నాయకులు కెంచె శ్రీనివాస్, కో కన్వీనర్లు యాదగిరి, కాశీనాథ్ పాల్గొని మాట్లాడారు. అన్ని అర్హతలున్న కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రిలే దీక్షలో కూర్చున్న విజయవంతం చేస్తున్న ప్రగతిశీల మహిళా సంఘం పీఓడబ్ల్యూ కార్యకర్తలకు పేరుపేరునా కోటకొండ మండల సాధన సమితి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎద్ల రాజు, ప్రవీణ్, ప్రభంజన్ రావు, ప్రజా పంథా నాయకులు జీ. వెంకట్రాములు, ఎదిరింటి నర్సిములు, భీమేష్, ఏ రాములు, రమేష్ బాబు, పొర్ల నర్సిములు, వన్నెకారి కృష్ణ, బీజేపీ నాయకులు రామకృష్ణ, భోగం శేఖర్, టీచర్ తిరుపతి నాయక్ ఒండుచెలిమె తండా సీపీఎం నాయకులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు అనువుగా గద్వాల

- జెడ్పీ చైర్‌పర్సన్ సరిత

నవతెలంగాణ - ధరూర్

పరిశ్రమల స్థాపనకు జోగులాంబ గద్వాల జిల్లా అనువుగా ఉన్నదని, గద్వాల నేసిన చీరలకు బ్రాండ్‌గా మారిందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరిత అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలు స్థానిక ఇండస్ట్రియల్ పార్క్ లో మురారి పరిశ్రమ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, కలెక్టర్ వల్లూరు క్రాంతి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పరిశ్రమలు స్థాపించి అనేకమందికి ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. టీఎస్ ఐ పాస్ టి ప్రైడ్ ద్వారా పరిశ్రమలు స్థాపించి ఆర్థికంగా అభివృద్ధి సాధించినట్లు పేర్కొన్నారు. చేనేత పరిశ్రమ ద్వారా చేనేత కార్మికులు లబ్ధి పొందు తున్నారని అన్నారు. గద్వాల చీరలు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయని, ఐటీ శాఖ మంత్రి చొరవ చూపి చాలా పథకాలు తీసుకువచ్చారన్నారు. చేనేత రంగాన్ని ప్రభుత్వం మరింత అభివృద్ధి చేసిందని అన్నారు.. నేతన్నకు చేయూత, చేనేత మిత్ర, నేతన్న బీమా తదితర కుల వృతులకు ఎన్నో పరిశ్రమలు స్థాపించి, పలు పథకాలతో చేనేత కార్మికులు లబ్ధిపొందుతున్నారని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకొని 10 వ సంవత్సరంలో దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. పరిశ్రమ శాఖ అభివృధిలో ఉందని అన్నారు. టీ ఎస్ ఐ పాస్ సింగిల్ విండో విధానం ద్వారా ఒకే దరఖాస్తు అన్ని శాఖల అనుమతి కోరుతూ ఆన్లైన్ లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. టి ఐడియా టిప్రైడ్ విధానం ద్వారా పరిశ్రమలు స్థాపించి పారిశ్రామికవేత్తలు కావాలని సూచించారు. టీఎస్ ఐపాస్ ద్వారా జిల్లాలో ఇప్పటివరకు రూ 23 25 కోట్ల పెట్టుబడితో 116 యూ నిట్లకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. తద్వారా 2152 ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని, టి ఐడియా పథకం కింద జిల్లాలో 147 దరఖాస్తులకు రూ.10.53 కోట్ల రాయితీ మంజూరు చేయడం జరిగిందన్నారు. టీ ప్రైడ్ పథకం కింద జూన్ 2014 నుంచి మార్చి 2023 వరకు ఎస్సీలకు 387 యూనిట్లకు రూ. 19.33కోట్లు, ఎస్టీలు 61 యూనిట్లకు గాను రూ. 3.52కోట్లు, దివ్యాంగులు 34 యూనిట్ల గాను రూ.1.53 కోట్ల రాయితీని మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. చేనేత రంగంలో మన జిల్లా ముందంజలో ఉందన్నారు. ముద్ర రు ణాల మంజూరు రికవరీలో జిల్లా ముందంజలో ఉం దన్నారు. చేనేత కార్మికులకు చేనేత బీమా ద్వారా ప్రమాదం జరిగి మరణిస్తే ఐదు లక్షల చొప్పున 11 మందికి 55 లక్షలు నేరుగా వారి ఖాతాలో జమచేసినట్లు తెలిపారు. నేరుగా సంక్షేమ పథకాల బెనిఫిట్ పొందాలని తెలిపారు. ప్రభుత్వ బుక్లెట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉత్త మ చేనేత కార్మికులుగా ఎంపికైన 5 మందికి శాలువాతో సన్మానించారు. మీ సేవ సెంటర్లు నిర్వహించిన వారికీ ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అభివృధి అధికారి యాదగిరి, చేనేత అభివృధి అధికారి గోవిందయ్య, వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్



ధరూర్ : ఈ నెల 12న జోగులాంబ గద్వాల జిల్లా ఐ డీ ఓసీ కార్యాలయ ప్రారంభానికి విచ్చేస్తున్న సీఎం కేసీఆర్ పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ సమావేశపు హాల్‌లో జిల్లా అధికారులతో ముఖ్య మంత్రి పర్యటనపై దిశానిర్దేశం చేశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 12న గద్వా లకు వ స్తున్న సీఎం కేసీఆర్ పర్యటన విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు విధిగా విధులు నిర్వహించాలన్నారు. ఎస్పీ ఆధ్వర్యంలో అన్ని ఏ ర్పా ట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, సెక్యూరిటీ, హెలిపాడ్ వద్ద భద్రత, పార్కింగ్ తదితర పనులపై పోలీస్‌శాఖ ఏర్పాట్లు చేయాలని ఆదేశిం చారు. వీవీఐపీలకు కూర్చోవడానికి కుర్చీల సమకూ ర్చడం, ప్రొటోకాల్ ఇన్విటేషన్ తదితర పనులను ఆర్డీఓకు అప్పగించారు. ఐ డీఓ సీ లో ప్లాంటేషన్ పుష్పా లంకరణ డయాస్ అలంకరణ తదితర పను లను హార్టికల్చర్ అధికారి నిర్వహించాలన్నారు. మూడు రోజుల ముందుగానే అన్నీ ఏర్పాట్లు చేయాల న్నారు. ఇతర జిల్లాలలో జరిగిన కార్యక్రమాలను వీడియోల ద్వారా గమనించి ఏర్పాట్లు చేయాల న్నారు. ఆర్ అండ్‌బీ శాఖ ఐడీఓసీలో రెడ్, గ్రీన్ కార్పెట్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జూన్ 11 లోపు లైటింగ్ సి స్టం ప్లాంటేషన్ గ్రీనరీ ఏర్పాటు చర్యలు తీసుకో వాలన్నారు. డ్రోన్ కెమెరా యాంకరింగ్ స్పీచ్ తదితర పనులను డీపీఆర్‌ఓ నిర్వహించాలని సూచించారు. పాసులు, డయాస్ పనులను ఆర్డీఓ అదనపు కలెక్టర్ చూడాలన్నారు. ఐ డీఓ సీ భవనం ముందు కలర్ఫుల్ లైటింగ్ పుష్పాల ంకరణ ఆర్ అండ్ బీ శాఖ నిర్వహిం చాలన్నారు. ఐ డీ ఓ సీ ప్రవేశ ద్వారం వద్ద స్వాగతం పలకడానికి పూజారి సన్నాయి మేళం ఏర్పాటుకు ఈడీ రమేష్ బాబుకు అప్పగించారు.భోజనం ఏర్పాటు తదితర పనులు సంబంధిత అధికారులు చూడాలన్నారు. మీటింగ్ హాల్ కెపాసిటీని బట్టి కుర్చీలు ఏర్పాటు ఆడియో సిస్టం ఏర్పాటు డీపీఆర్‌ఓ నిర్వహిం చాలన్నారు. ఐ డీ ఓ సీ లోపల, బయట శానిటేషన్,క్లీనింగ్ పనులు మునిసిపాలిటీ నిర్వహిం చాలని ఆదేశించారు. ఏ శాఖకు అప్పగించిన పను లను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు.

పురాతన బావుల సంరక్షణకు కృషి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



ధరూర్ : జిల్లాలోని పురాతన బావులను సంరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం హైదరాబాద్ కు చెందిన ది రేయిన్ వాటర్ ప్రాజెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లలో ఉండే పురాతన బావులను పరిశీలించారు. పురాతన బావుల సంరక్షణ నీటి నిల్వ పై సంస్థ ప్రతినిధి కల్పనా రమేష్ తమ సంస్థ ద్వారా పురాతన బావుల సంరక్షణ, వర్షపు నీటి ఆదా చేయుటపై కలెక్టర్‌కి వివరించారు. ఈ సందర్భంగా గద్వాల పట్టణంలోని నది అగ్రహారం రోడ్డు ఆంజనేయ స్వామి గుడి పక్కలో గల పురాతన బావిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పట్టణంలోని పురాతన బావులను సంరక్షించి వర్షపు నీటిని సంరక్షించడం, ఆర్చి నుండి ముఖ ద్వారం దగ్గర మెట్లు కనిపించే వరకు మట్టి తీసివేయాలన్నారు. బావిలో పూడికతీత, కంపచెట్ల తొలగింపు మొత్తం క్లీన్ చేసి ప్లాంటేషన్ చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని పురాతన బావుల సంరక్షణ, వర్షపు నీటి సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నర్సిములు , ది రేయిన్ వాటర్ ప్రాజెక్ట్ హైదరాబాద్ కల్పన రమేష్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోరం లేక.. సర్వసభ్య సమావేశం వాయిదా

ఉండవల్లి : ఎంపీటీసీ సభ్యుల కోరం లేకపోవడంతో మండల సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అంజిరెడ్డి తెలిపారు. మంగళవారం జరగాల్సిన మండల సర్వ సభ సమావేశం ఉండవెల్లి ఎంపీటీసీలు గైర్హాజరు కావడంతో అనుకున్నంత సభ్యులులేకపోవడంతో ఎంపీపీ మిస్సమ్మ తదుపరి తేదీని ప్రకటించి అనంతరం మండల సర్వసభ సమావేశం నిర్వహిస్తామని ఎంపీడీవో అంజిరెడ్డి తెలిపారు.

బహుమతులు అందజేయలేదు..



ధరూరు : ఏరువాక పున్నమి పురస్కరించుకుని కేటీదొడ్డి మండలం చింతలకుంటలో ఆదివారం బండలాగు పోటీలను గ్రామంలో నిర్వహించారు. పలు పేపర్లో, సోషల్ మీడియాలో బహుమతులు ఇచ్చినట్టు ప్రకటించినట్టు పలు న్యూస్ పేపర్లలో వచ్చిందని, కాని బహుమతులు అందజేయలేదని బండలాగుడు పోటీల విజేతలు పేర్కొన్నారు. మొదటి బహుమతి జెడ్పీటీసీ .కే.రాజశేఖర్ రూ. 25000,రెండో బహుమతి సర్పంచ్ సువర్ణ రూ.20,016, మూడో బహుమతి ఎంపీటీసీ గోవింద్ రెడ్డి 15016,నాలుగో బహుమతి రాయచారు అయ్యప్ప రూ.10,016, అయిదో బహుమతి సింగిల్ విండ్ డైరెక్టర్ రఘుకుమార్ శెట్టి రూ.5016, ఆరో బహుమతి భాస్కర్ రూ.3016లను ఏ ఒక్క వ్యక్తి కూడా అందజేయలేదని బండలాగు పోటీలో గెలుపొందిన అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దాతలు ప్రకటించిన బహుమతులను అందజేయాలని కోరారు. బహుమతులు అందించారని అన్నట్టు చెప్పిందుకు న్యూస్‌లో రావడం జరిగింది. జెడ్పీటీసీ రాజశేఖర్‌ని చేస్తున్న చరవాణి ద్వారా సపంప్రదించగా కొన్ని ఆకారణాల వల్ల ఇవ్వలేదని తెలిపారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

ధన్వాడ : నారాయణపేట జిల్లా పరిసర గ్రామాల్లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదోతరగతి, ఇంటర్(ప్రథమ, ద్వితీయ)సంవత్సరం పూర్తి చేసుకున్న ఎరుకల ఆదివాసీ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నట్లు ఎరుకల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు రాములు, అధ్యక్షులు పాతపల్లి నర్సింహ, ప్రధాన కార్యదర్శి గోపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమపేరు, సాధించిన పాయింట్స్/ మార్కులు, మీ స్కూల్, లేదా కళాశాల పేరు, పూర్తి చిరునామాను 8886091850, 6301086105, 9440666107లను సంప్రదించాలని కోరారు. ఈ నెల 10 వరకు వాట్సాప్, ఫోన్ చేసి కానీ నమోదు చేసుకోవాలని కోరారు. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఆదివారం మధ్యాహ్నం 12:30గంటలకు కృష్ణ గోకులం స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : జడ్జీ



నారాయణపేట టౌన్ : ప్రతిరోజు యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం అని జిల్లా జడ్జీ ఎంఎ రఫీ అన్నారు. మంగళవారం సిటిజన్ క్లబ్ లో పతాంజలి యోగా సమితి ఆధ్వర్యంలో 40 రోజుల పాటు యోగా శిక్షణ శిబిరాన్ని యోగా గురువు (హెడ్ మాస్టర్) సురేష్ ఆధ్వర్యంలో విద్యార్థు లకు యోగా, ధ్యానం వివిధ రకాల ఆసనాలు తదితర వాటిపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. మంగళవారం ముగింపు కార్యక్రమానికి జిల్లా జడ్జీ, అదనపు ఎస్పీ నాగేం ద్రుడు ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు వేసవిలో సమయాన్ని వృథా చేయకుండా యోగా, ధ్యానం, సాధన ద్వారా విద్యార్థుల్లో శరీర, మానసికంగా మనోధైర్యం కలుగుతుందని అన్నారు. చిన్నతనం నుంచి యోగా నేర్చుకుంటే భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. యోగా చేయడంతో జీవితంలో ఎలాంటి రోగా లు దరిచేరకుండా ఆయురా రోగ్యాలతో జీవించవచ్చని అ న్నారు. ప్రతి ఒక్కరూ యోగా చేయాలని తోటి వారికి నేర్పించాలని సూచించారు. యోగాతో మానసిక ప్రశాం తత కలుగుతుందన్నారు. విద్యార్థులకు యోగా,ధ్యానం నేర్పినయోగా గురువు సురేష్‌ని అభిన ందించారు. అనం తరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.. ఈ కార్యక్ర మంలో యో గా గురువు సురేష్, కౌన్సిలర్ శిరీష, విద్యాశాఖ అధికారి నాగార్జున రెడ్డి, లైన్స్ క్లబ్ సెక్రటరీ వెంకట్ రా ములు, పతాంజలి యోగా సమితి సభ్యులు రాజు ల హెూటి, గోపాల్, మల్లికార్జున్, బాలాజీ, యశ్వంత్, బల్వీర్, రాజు, బాలప్ప,బాలకృష్ణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కరిగిపోతున్న 'గుట్టలు'

- అనుమతుల పేర మొర్రం తరలింపు
- పట్టించుకోని అధికారులు





నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లా కేంద్రానికి అతి సమీపంలోని కొన్ని ప్రాంతాలలో అనుమతుల పేరా అక్రమంగా గుట్టలను తవ్వి మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. ఒక టిప్పర్‌కు మాత్రమే ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అనుమతి తీసుకొని ఇష్టానుసారంగా టిప్పర్ యజమానులు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు గుట్ట లను తవ్వి మొరాన్ని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మరికొందరైతే అనుమతులు ఉన్నాయంటూ అనుమతులు లేనిదే మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.తమ దగ్గర ప్రభుత్వ అనుమతులు ఉన్నాయంటూ చలామణి అవుతూ. తమ పలుకుబడితో వ్యాపారం కొనసాగిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. గుట్టల్లో చెట్లను అనుమతులు లేకుం డానే తొలగిస్తుండటం గమనార్హం. ఒకపక్క ప్ర భుత్వం హరితహారంతో మొక్కలు నాటుతుంటే అనుమతి లేకుం డానే చెట్లని తొలగించి మొరాన్ని తవ్వి సొమ్ము చేసుకుంటుండటంతో రాబోవు తరాలకు గుట్టలు అంటే ఏమిటని తెలి యని పరిస్థితి దాపురిస్తుందని ప్రజలు పేర్కొం టున్నారు. సంబంధిత అధికారులు మట్టి తవ్వకా లను అనుమతులు ఉన్నాయా? లేవా? ఎన్ని టిప్పర్లకు అనుమతులు ఉన్నాయి? సంబంధిత అధికారులు పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు. ఒక టిప్పర్ కు అనుమతి తీసుకుని ఉదయం 7 నుంచి రాత్రి 8 గంటల వరకు దాదాపు 8 టిప్పర్ల మొరాన్ని తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ, ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్ చేస్తున్న వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు గుట్టలను తవ్వే ప్రదేశాలను పర్యవేక్షించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై తాహసీల్దార్‌ను వివరణ కోరగా ఒక టిప్పర్ కు మాత్రమే ఒక్కొక్కరూ అనుమతులు తీసుకున్నారని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అను మతులు ఉన్నట్లు సూచించారు. ఎక్కడైతే అనుమతులు తీసుకు న్నారో అక్కడే గుట్టలు తవ్వి మోరాన్ని తరలించాలని పట్టణప్రజలు కోరుచున్నారు. అధికారులు స్పందించి మొర్రం తరలిస్తున్న విషయంపై తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

